



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 137 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప గురువారం 22 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :137 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA THU 22 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

**పోటీకి సై అంటున్న టీడీపీ, జనసేన, జాగృతి**



- కామన్ సింబల్తో పోటీకి కవిత కసరత్తు
- పోటీకి సిద్ధమంటున్న తెలుగుదేశం పార్టీ
- బరిలోకి దిగనున్న జనసేన
- ఒంటరి పోరుకు గిరిగీసుకున్న బీజేపీ టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయా?
- రాష్ట్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు

హైదరాబాద్:పెన్ పవర్ ఈ సారి మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. చాలా కాలంగా పోటీకి దూరంగా ఉన్న ఏపీ పార్టీలు తెలంగాణలోకి దూసుకొస్తున్నాయి. వీటికి కవిత పెట్టబోయే కొత్త పార్టీ తోడవుతోంది. అప్పటి వరకు పార్టీ గుర్తు ఫైనల్ కాకుంటే ఇక్కడ పెద్దగా ప్రచారం లేని పార్టీల కామన్ సింబల్పై తమ అనుకూలురను రంగంలోకి దించేందుకు మాజీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమవుతున్నారు. ఈ మేరకు యువకులు, మహిళలకు అవకాశం కల్పిస్తామని, అవసరమైతే తాను కూడా వచ్చి ప్రచారం చేస్తానని ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా 2018 ఎన్నికల తర్వాత తెలంగాణలో పోటీ చేయని తెలుగుదేశం పార్టీ ఈ సారి

- మిగతా 2లో



## ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

**దావోస్ వేదికగా డొనాల్డ్ ట్రంప్**

- ఐరోపాలో వలసలపై నియంత్రణ లేదన్న ట్రంప్
- తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో సాగుతుందన్న ట్రంప్
- దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసినట్లు వెల్లడి

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
- 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు

- మిగతా 2లో

# ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

## దావోస్ లో చంద్రబాబు విజయయాత్ర!

- దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ
- అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ఫిబ్రవరి 15 తర్వాత శంకుస్థాపన చేయాలని నిర్ణయం
- రాష్ట్రంలో హోటల్, పర్యాటక రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకు రావాలని కాలిబో సంస్థకు ఆహ్వానం




పెన్ పవర్ డెస్క్:ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.

**అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ముహూర్తం ఖరారు**

దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా

- మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్ లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో కీలక పరిణామం
- వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను సేకరిస్తున్న హోంశాఖ
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్యతో రాజధానిపై ఉన్న అనిశ్చితికి తెరపడనుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. 2024 జూన్ 2తో ఆ గడువు

- మిగతా 2లో






## ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

**దావోస్‌లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు**

- దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి లోకేశ్ బిజీబిజీ
- విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు జెరోధకు ప్రతిపాదన
- గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాలపై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు
- విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని స్కేల్ ఏఐకి ఆహ్వానం
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన గ్లోబల్ కంపెనీలు

- మిగతా 2లో

## మాపై భారీగా పన్నులేయండి

**400 మంది సంపన్నుల డిమాండ్**



- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి

- మిగతా 2లో

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ



- రెగ్యులర్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించిన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప
- రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచన

- మిగతా 2లో

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

- డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్టానికి పడిపోయిన రూపాయి
- ఒక దశలో 91.74 స్థాయికి చేరిన మారకం విలువ
- బంగారం, వెండి దిగుమతులు పెరగడం ఒక కారణం
- దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల తరలింపు ప్రభావం
- అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ భయాలు కూడా పతనానికి మరో కారణం

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### ఆరోగ్యం కోసం 'డిజిటల్ ఉపవాసం'

సాంకేతిక విప్లవం మూడు ట్యాబులు ఆరు స్మార్ట్‌ఫోన్లుగా విస్తరిస్తోంది. కంప్యూటర్ యుగంలోంచి డిజిటల్ యుగంలోకి అడుగిడిన నవ్య ఏఐ నరుడి జీవనశైలి సమూలంగా మారిపోయింది. డిజిటల్ వెలుగులు మానవాళి కళ్లకు నీలి తెరలు కప్పేస్తున్నాయి. అంతర్జాలం విశ్వవ్యాప్తం అయ్యింది. భూమి కుగ్రామంగా రూపాంతరం చెందింది. దేశ సరిహద్దులు రేఖామాత్రంగా మిగిలిపోయాయి. స్మార్ట్‌ఫోన్ ఉపకరణం మనవ శరీరంలో మరో అంగమై తిష్ట వేసింది. స్మార్ట్‌ఫోన్ లేకుండా బతుకులు అంధకారమయం అయ్యాయి. సమాచార సేకరణ, కమ్యూనికేషన్, వ్యాపారం, విద్య, వినోదాల కోసం తెరలను ఆశ్రయిస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ నీలి తెరలకు బానిసలుగా మారిపోతున్నాం. ప్రపంచ మానవాళి రోజుకు సగటున 6.5 - 7.0 గంటల పాటు స్క్రీన్ టైమ్ గడుపుతున్నారు. ఇండియాలో సహితం సగటున 5.0 - 7.4 గంటల పాటు స్మార్ట్ తెరలకు అతుక్కుపోతున్నారు. స్మార్ట్‌ఫోన్ దూరమైతే ప్రాణం పోయినంత పని అవుతున్నది. స్మార్ట్ తెరలు దూరమైతే ఊపిరి ఆగినంత అనుభవం కలుగుతోంది. మన జీవితాలు సాంకేతిక తెరలకు అంకితమై పోయాయి. స్మార్ట్‌ఫోన్, ఐప్యాడ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, టివీ, టాబ్లెట్ లాంటి స్మార్ట్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మన ఇండ్లల్లో నిత్యావసరాలు అయ్యాయి. పని పిల్లల నుంచి పండు ముసలి వరకు అందరూ ప్రతి రోజు గంటల పాటు అవసరం ఉన్నా లేకున్నా ఆయా కాంతివంతమైన తెరలకు అతుక్కుపోతున్నారు. రోజులు, వారాలు, మాసాలు, ఏండ్ల పాటు స్క్రీన్ టైమ్ పెరగడంతో మన శరీరాలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. స్క్రీన్ టైమ్ పెరగడం కారణంగా మానసిక ఒత్తిడి పెరగడం, ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, పనిలో ఉత్పాదకత పడిపోవడం, కంటి జబ్బులు కమ్ముకోవడం, మయోపియా, మెడనొప్పులు, భుజంనొప్పులు, తలనొప్పి, మెదడుపై తీవ్ర ప్రభావాలు చూపడం లాంటి ప్రమాదకర ప్రతికూల లక్షణాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగాల్లో భాగంగా రోజుకు 8 - 10 గంటలు నీలి తెరల ముందు స్మార్ట్ వర్క్ చేసే ఉద్యోగుల ఆరోగ్యాలు గాల్లో దీపాలు అవుతున్నాయి. పిల్లలు, విద్యార్థులు, యువత, మహిళలు సహితం అనవసరమైన, ప్రయోజనం లేని సామాజిక మాధ్యమాల్లో తలదూర్చి తమ విలువైన సమయం, ఆరోగ్యాలకు కోల్పోతున్నారు. ఈ ప్రమాదకర సమస్యకు విరుగుడుగా వచ్చిందే "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అనబడే సానుకూల ప్రక్రియ అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి నిర్దిష్ట సమయం (గంటలు లేదా రోజుల పాటు) పాటు డిజిటల్ తెరలను దూరంగా ఉండడాన్ని "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అని నిర్వచిస్తున్నారు. డిజిటల్ తెరలను విరామం ఇవ్వడం ద్వారా కళ్లకు విశ్రాంతి, మనసుకు ప్రశాంతత, శారీరక ఉపశమనం, సరిగ్గా నిద్రపోవడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు కొన్ని గంటలు లేదా వారంలో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ రోజులు స్క్రీన్‌లకు దూరంగా ఉండడం మన దినచర్యలో భాగం కావాలి. 20-20-20 నియమం ప్రకారం, తెరల ముందు 20 నిమిషాల గడిపిన తర్వాత 20 అడుగుల దూరంలో ఉన్న ఏదైనా వస్తువులను కొన్ని సెకన్ల పాటు చూడడం అలవర్చుకోవాలి. తెరల్లో మునిగినపుడు గదిలో సరైన వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలి. స్మార్ట్ తెరల్లో మునిగే వారు తరుచుగా నీరు తాగాలి. ఒగ గంట లేదా గంటన్నర తర్వాత ఐదు నిమిషాలు విరామం తీసుకోవడం మరువరాదు. వీటితో పాటు రోజుకు కనీసం 4 - 5 గంటల పాటు తెరలను మూసి వేసి డిజిటల్ ఉపవాస వ్రతం పట్టాలి. స్క్రీన్ టైమ్ తగ్గించడాన్ని 'డిజిటల్ డీటాక్స్'గా అర్థం చేసుకోవాలి. డిజిటల్ ఉపవాసం తీసుకున్న సమయాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులతో సరదాగా గడుపుతూ మానసిక శారీరక ఉపశమనం పొందాలి. కరోనా తర్వాత ఆన్‌లైన్ కోర్సులు లేదా తరగతుల ఉద్యమం రావడంతో పరిస్థితులు మన చేయి దాటాయి. పిల్లలు, యువత చేతుల్లో మనమే స్మార్ట్ ఫోన్లు పెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. స్క్రీన్ నుంచి విరామం తీసుకోవడం మన జీవనశైలిలో భాగం చేసుకోవాలి. వారానికి కనీసం ఒక రోజు డిజిటల్ ఉపవాసం ఆచరించాలి. రోజుకు కొన్ని గంటలు 'డిజిటల్ ఫాస్టింగ్'ను ఆశ్రయించాలి. 'డిజిటల్ ఫ్రీ జోన్' సమయంలో పుస్తకాలు చదవడం, ఆత్మీయులతో గడపడం, నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం, ఆఫ్‌లైన్ కార్యాలకు పూనుకోవడం లాంటివి ఆచరణలో పెట్టాలి. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడం మంచిది. రాత్రి సమయంలో తెరలకు లొంగితే నీలి కాంతి తెరల వల్ల మెలటోనిన్ హార్మోన్ల విడుదల తగ్గి నిద్రకు అంతరాయం కలుగుతుంది. డిజిటల్ ఉపవాసాలను ఆచరణలో పెడుతూ మనసు, మెదడులను సాంకేతిక విష వలయం నుంచి విముక్తి చేయాలి. డిజిటల్ స్క్రీన్‌టైమ్‌ను తగ్గిస్తూ, శారీరక మానసిక వికాసానికి పునాదులు వేద్దాం. రోజుకు కొన్ని గంటల పాటు తెరలకు విడాకులు ఇద్దాం. ముఖ్యంగా నేటి పిల్లలు, యువతను డిజిటల్ తెరలకు దూరంగా ఉంచడానికి డిజిటల్ ఉపవాస ప్రక్రియను ఆచరణలోకి తీసుకొని వద్దాం.

# ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

ఐరోపా సరైన దిశలో పయనించడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐరోపాలో వలసలపై సరైన నియంత్రణ లేదని అన్నారు. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు.ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వివిధ దేశాలపై సుంకాల విధించడం ద్వారా తమ వాణిజ్య లోటును గణనీయంగా తగ్గించామని ఆయన తెలిపారు. వెనెజువెలాకు ఇప్పుడు సమర్థవంతమైన కొత్త నాయకత్వం లభించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా తప్ప మరే ఇతర దేశం కూడా సురక్షితంగా ఉంచలేదని ఆయన స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్ కొనుగోలుపై తక్షణమే చర్చలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. డెన్మార్క్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. డెన్మార్క్ కృతజ్ఞత లేని దేశమని ఆయన అభివర్ణించారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత గ్రీన్‌ల్యాండ్‌ను తిరిగి అప్పగించడం అమెరికా చేసిన పొరపాటని ఆయన అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీ చేతిలో ఓడిపోయిన డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేకపోయిందని ఆయన గుర్తు చేశారు. డెన్మార్క్ మరియు గ్రీన్‌లాండ్ ప్రజల పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు
# సుప్రీం కోర్టులో నిరాశ

ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప తమ డిఫాల్ట్ బెయిల్ ను రెగ్యులర్ బెయిల్ గా మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.
ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు, నిందితులకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది ట్రయల్ కోర్టేనని స్పష్టం చేసిన ధర్మాసనం, నాలుగు వారాల గడువు ఇస్తూ ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. డిఫాల్ట్ బెయిల్ ఇచ్చిన సందర్భంగా విధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

**మద్యం కేసు నేపథ్యం**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరిగాయని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 'జే బ్రాండ్' పేరుతో ప్రజలను నిలువుదోపిడి చేశారని తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారంపై లోతైన విచారణకు ఆదేశించింది. దీంతో అప్పటి మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు కాగా, పలువురిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఇప్పటికే కొందరు నిందితులకు బెయిల్ లభించగా, మరికొందరు ఇంకా జైలులోనే ఉన్నారు. ఇంకొందరు నిందితులుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

## మున్సి'పోల్స్' బరిలో
# మరో 3 పార్టీలు..!

- మొదటి పేజి తరువాయి

పోటీకి రెడీ అవుతోందని తెలుస్తోంది. దీంతో పాటు ఆ పార్టీకి ఏపీలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా బరిలోకి దిగేందుకు రెడీ అవుతోంద ని సమాచారం. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఎన్ని కల సన్నాహక పనులను ప్రారంభించినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల అవసరాలకు అనుగుణంగా వాటిని పునర్నిర్మించే ప్రణాళికలతో, పార్టీ తెలంగాణలోని వివిధ స్థాయిలలోని తన రాజకీయ కమిటీలను రద్దు చేసింది. పొత్తుపై బీజేపీతో చర్చలు త్వరలోనే జరిగే అవకాశం ఉందని తెలంగాణకు చెందిన నాయకుడొకరు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తమ పార్టీ పొత్తులు లేకుండా మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రకటించడంతో అనిశ్చితి కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్లో టీడీపీ, జనసేనతో బీజేపీకి పొత్తు ఉంది. ఇక్కడ వేర్వేరుగా పోటీ చేస్తారా..? లేక టీడీపీ.. జనసేన కలిసి బరిలోకి దిగుతాయా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆగస్టు 2024లో తెలంగాణ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో, రాష్ట్రంలో పార్టీని పునరుద్ధరించి బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంస్థాగత పునర్నిర్మాణం, సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని కూడా ఆయన నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో టీడీపీ, జనసేన మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయవచ్చునే ప్రచారం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనా మరో మూడు రాజకీయ పార్టీలు తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపబోతోందనేది హాట్ టాపిక్ గా మారింది.

# ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రాన్ని టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఆర్‌టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన పర్యటనను వేగవంతం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సదస్సులో భాగంగా ఆయన ఫిన్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, స్పష్టమైన ప్రతిపాదనలతో వారిని ఏపీకి ఆహ్వానించారు.

**విశాఖలో టెక్ హబ్.. జెరోధాకు ప్రతిపాదన**

ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అక్కడ ఒక టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్‌పై ఈ కేంద్రం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం కావాలని, యువ పారిశ్రామికవేత్తలకు లీడ్ మెంటర్‌గా వ్యవహరించాలని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ప్రతిపాదనలపై స్పందించిన నిఖిల్ కామత్, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రీన్ ఎనర్జీపై జపాన్ సంస్థ 'జెరా'తో చర్చలు**

పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన జపాన్ సంస్థ 'జెరా' (జీజు-ూా) గ్లోబల్ సీఈవో, ఛైర్మన్ యుకియో కానితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, సమీప ప్రాంతాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇక్కడ తయారైన లో-కార్బన్ అమ్మోనియాను జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ఆయన వివరించారు.
పారిశ్రామిక అవసరాల కోసం రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉద్గారాలను తగ్గించేందుకు ఏపీ జెన్‌కో, ఎన్టీపీసీలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీనిపై యుకియో కాని సానుకూలంగా స్పందిస్తూ, భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్‌లను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

**ఏఐ రంగంలోకి 'స్కేల్ ఏఐ'కి ఆహ్వానం**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న 'స్కేల్ ఏఐ' (ూఘుశ్రీవ ూ×) గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్‌తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. సుమారు 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఈ సంస్థ అమెరికా రక్షణ శాఖ, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో 'స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) భాగస్వామ్యంతో ఏఐ భద్రత, గవర్నెన్స్‌పై ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్ల కోసం తమ ప్లాట్‌ఫామ్‌ను అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏఐ అక్షరాస్యతను పెంచే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ విజన్‌ను ప్రశంసించిన ట్రెవర్, పెట్టుబడి ప్రతిపాదనలను తమ బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని చెప్పారు.

## ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

- మొదటి పేజి తరువాయి

అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కు శంకు స్థాపన చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్లాంట్ పురోగతిని మంత్రి లోకేశ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**ఏపీలో పర్యాటకానికి పెద్దపీట**

ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ 'తమారా లీజర్' సీఈవో సృష్టి శిబులాల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు పూర్తిగా సిద్ధంగా ఉందని ("ఏపీ ఈజ్ అన్ లాక్") తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ, కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లోనూ అద్భుతమైన టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పర్యాటక ప్రాంతానికి రోడ్లు, విమానాశ్రయాల కనెక్టివిటీ ఉందని, హోటల్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సీఎం వివరించారు.

**ఎకో-టూరిజం, హోమ్ స్టే లపై తమారా ఆసక్తి**

ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై తమారా లీజర్ సంస్థ సానుకూలంగా స్పందించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యావరణ హితమైన 'ఎకో-టూరిజం' పార్కులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం సహా ఇతర ప్రాంతాల్లో 'హోమ్ స్టే' ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 'కమ్యూనిటీ ఫస్ట్' అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ ప్రాజెక్టులలో భాగస్వాములను చేస్తామని సీఎంకు వివరించారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యాభివృద్ధి**

టెక్నాలజీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సీఈవో స్కాట్ శాండ్స్ఫెర్ తో సీఎం చర్చలు జరిపారు. ఇప్పటికే వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలో ఏఐ అకాడెమీ ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించి, మరింత మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధురవాడలోని ఐటీ సెజ్ లో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- మొదటి పేజి తరువాయి

'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు.ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్‌సభ స్పీకర్‌తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# రికార్డు స్థాయిలో రూపాయి పతనం

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్‌లో నెలకొన్న పలు ప్రతికూల పరిణామాల మధ్య ఒక్కరోజే 77 పైసల మేర విలువను కోల్పోయింది.నిన్న 90.97 వద్ద ముగిసిన రూపాయి, ఇవాళ ఉదయం 91.05 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఖీ××లు) దేశీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకోవడం పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది.మరోవైపు అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందన్న వార్తలు వంటి అంతర్జాతీయ అంశాలు కూడా రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. వీటికి తోడు దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగడం రూపాయి విలువను మరింత బలహీనపరిచిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- మొదటి పేజి తరువాయి

ముగియడంతో, ఏపీకి స్వతంత్ర రాజధానిని అధికారికంగా ప్రకటించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, అమరావతిని రాజధానిగా ఖరారు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ఒక నివేదిక పంపింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, చేపట్టిన నిర్మాణాల వివరాలతో కూడిన నోట్‌ను సమర్పించింది.ఈ నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ, దీనిపై తదుపరి చర్యలు ప్రారంభించింది. రాజధాని ఎప్పటి నుంచి అమల్లోకి రావాలో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనపై పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యవసాయ శాఖలతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా కేంద్ర హోంశాఖ సేకరిస్తోంది.అన్ని శాఖల నుంచి అభిప్రాయాలు అందిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పంపనున్నారు. క్యాబినెట్ ఆమోదం లభించగానే, పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణ కోసం బిల్లును ప్రవేశపెడతారు. ఈ చట్టసవరణతో అమరావతికి రాజధానిగా శాశ్వత భద్రత, చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. తద్వారా భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు భరోసా కలుగుతుందని, రాజధాని నిర్మాణ పనులు వేగవంతమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## మాపై భారీగా పన్నులేయండి

భవిష్యత్ ప్రణాళికలు వేసుకుంటూ, కొత్త అవకాశాలను వెతుక్కుంటూ ప్రతిఏటా దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు (డబ్ల్యూఈఎఫ్) వ్యాపారవేత్తలు వస్తుంటారు. ఈ నేపథ్యంలో 400 మంది సంపన్నులు వినూత్న డిమాండ్ చేశారు. తమపై భారీగా పన్నులు విధించాలని ఇచ్చిన పిలుపు ఆశ్చర్యపరుస్తోంది 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఈ బృందం.. "ఒఅఎవ్ శీ ఔఅఅ" పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. సూపర్ రిచ్ వ్యక్తులకు, మిగతా మానవాళికి మధ్య అంతరం నానాటికీ పెరుగుతోందని హెచ్చరించారు. దానిని రూపుమాపాలంటే ధనవంతులపై అత్యధిక పన్నులు విధించాలన్నారు. ప్రజా జీవితం, రాజకీయ వ్యవస్థలను సంపన్నులు ప్రభావితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ భారీ సంపద ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తోందని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. "భారీ సంపద కలిగిన కొందరు మన ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వాలను స్వాధీనం చేసుకున్నారు. మీడియా స్వేచ్ఛను హరించారు. ఆవిష్కరణలపై పట్టు బిగించారు" అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. "అసలుసిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను తిరిగి కోరుకుంటున్నాం. ఆ దిశగా ప్రగతిశీల సంపద పన్నులు విధించాలి. ఈ పన్నులతో కుబేరుల జీవన ప్రమాణాలు ఏమాత్రం పడిపోవు. పైగా ఆరోగ్యం, విద్య వంటి ప్రజాసేవలకు మరిన్ని నిధులు అందుతాయి" అని ఆ లేఖలో పేర్కొన్నారు. భారతదేశంలో సూపర్ రిచ్ వ్యక్తులపై పన్నులు పెంచాలనే ప్రతిపాదనలు, చర్చలు ఉన్నాయి. మన దేశంలో ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలు ఉన్నాయని ఫ్రాన్స్ ఆర్థికవేత్త, 'క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ' పుస్తక రచయిత థామస్ పికెట్టీ గతంలో వ్యాఖ్యానించారు. దీనిని నివారించాలంటే దేశంలో ఉన్న సూపర్ రిచ్ వ్యక్తులపై అధికంగా పన్నులు (ఝ×) విధించాలని సూచించారు.

# భక్తుల సొమ్ము కాజేసే దొంగ అరెస్ట్.

## -56.2 గ్రాముల బంగారం,6100 నగదు స్వాధీనం.

తిరుమల, పెన్ పవర్, జనవరి 21.

తిరుమలలో శ్రీవారి భక్తుల నుండి నగలు నగదు కాజేస్తున్న ఓ వ్యక్తిని బుధవారం అరెస్టు చేశారు తిరుమల వన్ టౌన్ పోలీసులు. నిందితుడు వద్ద నుండి 56.2 గ్రాముల బంగారం తో పాటు 6100 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 10 న తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో తమిళనాడుకు చెందిన ఓ భక్తురాలు నుండి చేతివాటం ప్రదర్శించి బంగారు నగలు కాజేశారు. దీంతో మహిళ తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. క్రైమ్ నెంబర్:2/2026 కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో నిందితుని గుర్తించారు. కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా వాసి శివ ఏశివయ్య (55) గా తేల్చేశారు. నిందితుడిని పట్టుకోవడంలో తిరుమల వన్ టౌన్ ఎస్ఐలు చలపతి, రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# గూడూరు నియోజకవర్గంలో బీఎస్పీ బలోపేతానికి కార్యాచరణ

గూడూరు, పెన్ పవర్,జనవరి,21:
గూడూరు నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తున్నాయి. సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో గూడూరుచిల్లకూరు మండల పరిధిలోని రైటర్ సత్యం వద్ద అమరావతి హోటల్లో ఈ నెల 23 న గూడూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో మండల, బూత్, సెక్టార్ కమిటీల నియామకం జరగనుండటంతో పార్టీకి చెందిన ఫుల్ బాడీ సభ్యులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా అయ్యవారిపాలెంలో బీఎస్పీ నేతలు ప్రజలను కలిసి



సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యర్థులకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జ్ మిజూరు సుబ్రమణ్యం, పట్టణ అధ్యక్షులు జి. వెంకటేశ్వరరాజు, రాష్ట్ర కార్యదర్శి నాశిన భాస్కర్ గౌడ్, డి. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కుటుంబ సమేత దర్శనం

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,జనవరి ,21 :
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన మా ఆత్మీయులు, సత్తెనపల్లి శాసనసభ్యులు పెద్దలు కన్నా లక్ష్మీనారాయణ ఆలయ అతిథి గృహం వద్ద ఆత్మీయ స్వాగతం తెలియజేయడం జరిగింది. ఆలయ దక్షిణ గోపురం వద్ద వేదపండితులు సాదరంగా స్వాగతం పలికిన అనంతరం, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక రాహుకేతు పూజల్లో వారు పాల్గొని స్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం పొందారు. వేదాశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు స్వామిఅమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

# శ్రీకాళహస్తి దేవస్థాన గోశాలలపై చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ పర్యవేక్షణ

శ్రీకాళహస్తి, పెన్ పవర్, జనవరి ,21 :
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన పాలకమండలి చైర్మన్ శ్రీ కొట్టేసాయి ప్రసాద్ దేవస్థానానికి చెందిన గోశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోవుల ఆరోగ్య పరిస్థితులు, అవసరమైన మందులు, మేత సరఫరా, అలాగే నిర్మాణంలో ఉన్న షెడ్ల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి చైర్మన్ తెలుసుకున్నారు. గోశాలలో గోవులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు దండి రాఘవయ్య, నాగరాజు, లక్ష్మీనారాయణ, కుసుమ కుమారి, స్రవంతి, సావిత్రి పాల్గొన్నారు. మీకు కావాలంటే ఇంకా కాస్త రాజకీయ/భక్తి టచ్తో లేదా ప్రెస్ నోటు స్టైల్లో కూడా మార్చిచ్చే అవకాశం ఉంది.



# భక్తుల ఆరోగ్యమే ధ్యేయంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో లడ్డు తయారీపై చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ కఠిన తనిఖీలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, జనవరి, 21 :
భక్తులకు అందించే ప్రసాదంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్న సంకల్పంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ లడ్డు తయారీ విభాగంలో కఠినమైన, సమగ్ర తనిఖీలు నిర్వహించారు. లడ్డు తయారీలో ఉపయోగిస్తున్న ముడి సరుకుల నాణ్యత, పరిశుభ్రత, సిబ్బంది విధి నిర్వర్తనపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యున్నత ప్రమాణాలు పాటించాల్సిందేనని అధికారులను హెచ్చరించారు. భక్తుల విశ్వాసానికి భంగం కలగకుండా ప్రసాదం పవిత్రంగా, నాణ్యంగా ఉండాలన్నది దేవస్థాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు నాగరాజు, దండి రాఘవయ్య, లక్ష్మీనారాయణ, కుసుమకుమారి, స్రవంతి, సావిత్రి పాల్గొని చైర్మన్కు పూర్తి సహకారం అందించారు. భక్తుల ఆరోగ్యం, దేవస్థాన ప్రతిష్టకు ఎలాంటి రాజీ ఉండదని ఈ తనిఖీలు స్పష్టంగా చాటిచెప్పాయి.





# యద్దల నరేంద్ర రెడ్డిని పరామర్శించిన మగ్దూమ్ మొహిద్దిన్

గూడూరు, పెన్ పవర్,జనవరి,21:
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త యద్దల నరేంద్ర రెడ్డి తండ్రి యద్దల వెంకట సుబ్బారెడ్డి ఇటీవలే స్వర్గస్తులైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మంగళపూరులోని యద్దల నరేంద్ర రెడ్డి నివాసానికి చేరుకున్న వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు షేక్ కాలేషా , వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి, మైనారిటీ నాయకులు షాకీర్, సలీం, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.
ఈ దుఃఖ సమయంలో యద్దల నరేంద్ర రెడ్డి కుటుంబానికి వైసీపీ నేతలు ధైర్యం చెప్పి, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రభుత్వ భూముల దోపిడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన





గూడూరు, పెన్ పవర్,జనవరి,21:
గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను అక్రమంగా దోచుకుంటున్న ఘటనలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు సామాన్య ప్రజల హక్కులని, వాటిని కబ్జా చేసే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. భూ దోపిడీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శీను గౌడ్, డా. రామకృష్ణ, పూల చంద్ర శేఖర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతాప్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి



కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 21
కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని మాజీ మంత్రి, వైయస్సార్సీపి రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావులు పరామర్శించారు. ఇటీవల ప్రతాప్ కుమార్ రెడ్డి గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీ చేయించుకుని బుధవారం కావలిలోని ఆయన నివాసానికి వచ్చారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రతాప్ కుమార్ రెడ్డిని వారు పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రతాప్ కుమార్ రెడ్డిని కావలి పట్టణ, రూరల్, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలకు చెందిన వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుమార్ రెడ్డి నాయకులు కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించారు./

# ప్రతాప్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన కాకాణి





కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 21
ఇటీవల గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేయించుకుని కొద్ది రోజులు బెంగళూరులో విశ్రాంతి తీసుకుని కావలిలోని తన నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే, కావలి వైఎస్ఆర్సిపి ఇంచార్జ రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని, మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. బుధవారం కావలిలోని ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి కాకాని చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై కొంత సేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి, సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# కావలి మున్సిపల్ మినీ స్టేడియంకు మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి పేరు పెట్టాలి

కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 21
కావలి మున్సిపల్ మినిస్ట్రేడియం కు మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు పేరును పెట్టాలని రాష్ట్ర బిజెపి నాయకుడు కంచర్ల మురళీకృష్ణ నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ బోర్డ్ చైర్మన్ రవి నాయుడు ని విజయవాడలోని కార్యాలయంలో తన ప్రతినిధి బృందంతో కలిసి కావలి స్టేడియం కు గొట్టిపాటి కొండపనాయుడు పేరు పెట్టాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ కావలి నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని సేవలు చేసిన సీనియర్ రాజకీయ నాయకుడు, దివంగత నేత గొట్టిపాటి కొండపనాయుడు పేరును కావలి స్టేడియం కు పెట్టడం సముచితంగా ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతున్న రోజుల్లో 1972లో కావలి నియోజకవర్గంకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభకు ఎన్నికైన ఘనత గొట్టిపాటి దేనన్నారు. ఇప్పటికీ నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి కనిపిస్తూ ఉంటుందని, అలాంటి వ్యక్తి పేరును స్టేడియం కు పెట్టడం రాబోయే తరాలు ఆయనను గుర్తుంచుకునేలా చేస్తుందన్నారు



# కూటమి ప్రభుత్వం వల్లే రాయలసీమ ప్రజలకు నష్టం.

## - రాయలసీమ నీటి ఎత్తిపోతల పథకం చర్చాగోష్టి కార్యక్రమంలో మేధావుల అభిప్రాయాలు.







తిరుపతి, పెన్ పవర్,జనవరి 21.

కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాయలసీమ కు నష్టం జరుగుతుందని ప్రముఖ మేధావులు స్పష్టం చేశారు. రాయలసీమ ప్రజలకు జరుగుతున్న అన్యాయం పై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమానికి సన్నద్ధం అవుతున్నారు. రాయలసీమప్రాంతంలో ప్రజాప్రతినిధులు అంతా పార్టీ జెండాలు, అజెండాలు పక్కనపెట్టి పార్టీలకు అతీతంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేయడం వల్ల సీమకు జరుగుతున్న అన్యాయంను ప్రజలవద్దకు బలంగా తీసుకువెళ్లాలని తీర్మాణం చేశారు మేధావులు. "రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధనసమితి" పేరుతో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. తిరుపతి నగరంలో ఈరోజు నిర్వహించిన రాయలసీమ ఎత్తిపోతలపథకం పై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మేధావులు, విద్యావేత్తలు, రాజకీయపార్టీలు నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు.

తిరుపతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భూమన అభినయ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన రాయలసీమ ఎత్తిపోత పథకం చర్చా కార్యక్రమంలో మేధావులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. తిరుపతి నగరం బ్యాంకు కాలనీలోని డిఎల్ఆర్ గ్రాండ్ హోటల్ లో జరిగిన చర్చా కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, నగర ప్రముఖులు పాల్గోన్నారు. పోతిరెడ్డిపాడు పాదయాత్ర ముగిసి 40 ఏళ్లు అయిన సంధర్బంగా రాయలసీమ కు తాగునీరు,సాగునీరు విషయంలో జరుగతున్న అన్యాయం పై చర్చించారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన సమితి పేరుతో ప్రజలు ముందుకు ఉద్యమం రూపంలో ముందుకు తీసుకువెళ్లేందుకు తిరుపతి నుంచి తొలి అడుగు శ్రీకారం చుట్టింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఒత్తిళ్లతోనే ఇదిఅంతా జరిగిందని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన మాటలు పై ఈరోజు సీమ ప్రాంతంలో ప్రతి ఒక్కరిలోను తీవ్ర ఆగ్రహ జ్వాలలు రేకెత్తిస్తున్నాయి.తిరుపతి నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భూమన అభినయ్ రెడ్డి నేతృత్వంలో రాయలసీమ అధ్యయనాలు సంస్థ అధ్యక్షుడు భూమన సుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం చర్చా కార్యక్రమంలో మేధావులు, తిరుపతి నగర ప్రముఖులు, రాజకీయ పార్టీలు ప్రముఖులు అంతా హజరై తమ అభిప్రాయాలను తెలియజేశారు.

**భూమన సుబ్రమణ్యం.. రాయలసీమ అధ్యయనాలు సంస్థ ,చైర్మన్**

కూటమి ప్రభుత్వం పాలనలో రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదల చేయడం పై రాయలసీమ ప్రాంత ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెల్లుబికుతోంది. తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై

ఈప్రాంత ప్రజలు అట్టుడుకి పోతున్నారని మండిపడ్డారు రాయలసీమ అధ్యయనాలు సంస్థ అధ్యక్షుడు భూమన సుబ్రమణ్యం రెడ్డి. .సీమ కు జరుగుతున్న అన్యాయం పై ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు నోరు మెదపడం ప్రశ్నిస్తున్నారు. ఆనాడు పోతి రెడ్డిపాడు ఎత్తిపోతల పథకం కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కాల్సి పాదయాత్ర చేసి నేటికి 40ఏళ్లు పూర్తైన నేపథ్యంలో తిరిగి ఈరోజు

మళ్లీ రాయలసీమకు జరుగుతున్న అన్యాయం పై గొంతెత్తి పోరాటం చేయాల్సిన దుస్థితి ఇంకా కొనసాగుతోందన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యం పెంపు జరిగిందన్నారు రాయలసీమ అధ్యయనాలు సంస్థ అధ్యక్షుడు భూమన సుబ్రమణ్యం.

రాయలసీమ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం సాధన సమితి పేరుతో క్షేత్రస్థాయిలో అందర్ని కలుపుకుని, వామపక్షపార్టీలు మద్దతుతో ముందకు వెళ్లేందుకు సిద్ధం అవుదామన్నారు. ఈరోజు రాయసీమ ప్రాంతంలో కృష్ణానది ప్రవహిస్తున్న నికరజలాలు పూర్తిస్థాయిలో వాడుకోలేని దుస్థితి వచ్చిందన్నారు. పోతిరెడ్డిపాడు సామర్థ్యం లక్ష క్యూసెక్కులకు పెంచాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం శ్రీశైలం ప్రాజెక్టు 800 అడుగులు ఎత్తులో ఉండగానే నీటిని తరలించుకుని పోతున్నారని, సీమ ప్రాంతానికి చెందిన ఇదే చంద్రబాబు గతంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చిత్తూరు జిల్లాకు కేటాయించిన 7 టిఎంసిలు నీటిని రద్దు చేసిన విషయం గుర్తు చేశారు.

**కందారపు మురళి.. సిపిఎం నేత కామెంట్స్..**

రాయలసీమ కోసం ప్రత్యేకంగా డిక్లరేషన్ చేసిన బిజెపి ఎందుకు నోరు మెదపడం లేదని మండిపడ్డారు సిపిఎం నేత కందారపు మురళి, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదల చేసింది తన వల్లే అంటు బహిరంగ ప్రకటన చేస్తే ఏపి ముఖ్యమంత్రి ఇంతవరకు ఖండించక పోవడం దారుణమని మండిపడ్డారు.దురదృష్టం ఏమంటే ఏపికు అత్యధికకాలం ముఖ్యమంత్రులుగా పనిచేశారని, ఎక్కువగా నష్టపోయింది రాయలసీమ ప్రాంతమే అన్నారు.కూటమి ప్రభుత్వం ఎత్తిపోతల పథకం ఆపడం రాయలసీమకు తాగునీరు లేకుండా చేయడమేనన్నారు.రాయలసీమ ఎత్తిపోతల పథకంలో సిపిఎం పార్టీ తరపున అందరు భాగస్వామ్యం అవుతామన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పై సిఎం చంద్రబాబు నాయుడు నోరువిప్పాలని డిమాండ్ చేశారు సిపిఎం నేత కందరపు మురళి. కేంద్రం లో భాగస్వామిగా ఉన్న కూటమినేతలా ష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల కోసం ఎంత మేరకు నిధులు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఈరోజు రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల కోసం రెండు లక్షల కోట్లు కావాల్సి ఉందన్నారు.

**ఎం.గురుమూర్తి.. తిరుపతి ఎంపి.,**

రాయలసీమ ప్రాంతానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు మేలు చేస్తే, ఆయనతనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే మరింత మేలు జరిగిందన్నారు తిరుపతి ఎంపి గురుమూర్తి. ఈరోజు సీమ ప్రాంతం నుంచి 6 లక్షలు మంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది అంటే ఈ ప్రాంతంలో సరైన సాగునీరు,తాగునీరు లేకపోవడమే అన్నారు తిరుపతి ఎంపీ గురుమూర్తి.బావితరాలు భవష్యత్ కు సంభంధించిన అంశంపై రాయలసీమ ఎత్తిపోతల పథకం పై పోరాటం చేయాన్నారు ఎంపి గురుమూర్తి.

**యండవల్లి శ్రీనివాసులు రెడ్డి..మాజీ ఎమ్మెల్సీ..**

హంద్రీనీవా ,గాలేరు నగరి ప్రాజెక్టులు అన్నింటికి 2007లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 70 పనులు పూర్తి చేస్తే, 30 శాతం పనులు చేయడానికి పాలకులు ముందుకు రాలేక పోయారని మండిపడ్డారు. 801 అడుగులు ఎత్తులో తెలంగాణ ఆరు టిఎంసి లు నీరు తరలించుకుని పోతుంటే, రాయలసీమ ప్రాంతం కు తరతరాలుగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.భవిష్యత్ లో నీటి యుద్దాలు జరుగుతాయనిఅంటే..ఇప్పుడే ఆపరిస్థితి వచ్చింది అంటున్నారు.వరదలు సమయంలో 587 టిఎంసిలు నీరు కృష్ణజలాలు వృధాగా సముద్రం పాలుఅవుతున్నాయన్నారు.రాయలసీమ ఎత్తిపోతల పథకం ఉద్యమం ద్వారానే శరణ్యం అన్నారు మాజీ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసలు రెడ్డి.

**భూమన అభినయ్ రెడ్డి.. తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి**,రాయలసీమ కు జరుగుతున్న అన్యాయం ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిన అవశ్యకత ఉందన్నారు. పోతిరెడ్డిపాడు పాదయాత్ర ముగింపుకు 40 ఏళ్లు పూర్తయిన రోజు ఈసమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మిగిలుజలాలు పూర్తిగ వాడుకునే హక్కు మనకు ఉంది. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన వెంటనే తిరుపతి కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టామన్నారు. మీ తప్పిదాలు ప్రశ్నిస్తే మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు, మాపై కేసులు పెడుతున్నారు. అన్నిపార్టీలతో కల్సి దీనిపై ఉద్యమం పోర

80 ఎం.ఎల్.డి అవసరం ఉంది. గ్రేటర్ తిరుపతిగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో భవిష్యత్ లో తాగునీరు అవసరాలు మరింత రెట్టింపు అవుతాయి. రాయలసీమ ప్రాంతంలో ఉన్న అన్ని పట్టణాలు,నగరాలు,గ్రామాలకు ఇదే పరిస్థితి ఉత్పన్నం అవుతుంది. రాయలసీమ ఎత్తిపోతలపథకం సాధన సమితి పేరుతో ఉద్యమం జరిగితే మరింత ముందుకు వెళ్లాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదల చేయడం కూటమి ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. పోతిరెడ్డిపాడు ను సందర్శించాల్సి ఉంది. ఉద్యమం దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు భూమన అభినయ్ రెడ్డి. ప్రతి ఒక్కరు ఈ విషయంలో భుజాన కెత్తుకోవాల్సిన అవసరం ఉంది..



## అబద్దాన్ని నిజం చేయడం నిజాన్ని అబద్ధంగా చెప్పడం చంద్రబాబుకే చెల్లింది...వైసిపి

ఆత్మకూర్ పెన్ పవర్ జనవరి 21.

మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నెల్లూరు జిల్లా ఆత్మకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, మేకపాటి విక్రం రెడ్డి లు మాట్లాడుతూ తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ కార్యకర్తలకు తాము అండగా ఉంటామని తెలిపే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీతో ఈ పర్యటన చేస్తున్నామని అందులో భాగంగా ఆత్మకూరులో కూడా సమావేశం నిర్వహించామని తెలిపారు.. ప్రతిక్షణం తాము కార్యకర్తలకు అండగా ఉంటామని ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట ప్రస్తుత ప్రభుత్వం వాళ్ళకు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తుందని ఇది సరైన కాదని ప్రస్తుతం వీరు వ్యవహరించే తీరే వచ్చే తమ ప్రభుత్వం కూడా చేయవలసి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ప్రభుత్వ ప్రతినిధులుగా పనిచేస్తుందని దానికి తగిన మూల్యం చెల్లించుకోవల వస్తుందని తెలిపారు.. రాష్ట్రంలో జలాశయాల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉండి వాటి నిర్వహణ గాలికి వదిలేసి పట్టించుకోకపోవడంపై తాము ప్రశ్నిస్తే దానిని తప్పు పట్టడం విడ్డూరంగా ఉందన్నారు..ప్రభుత్వ తీరును తాము అసెంబ్లీలో ప్రశ్నిస్తే అర్థం పర్థం లేని సమాధానాలతో ప్రభుత్వం దాటి వేయడం సరికాదన్నారు.. చంద్రబాబు నాయుడు విధానం ఉన్నది లేనట్టుగాను లేనిది ఉన్నట్టుగా చూపించే మాంత్రికుడు అని ఎద్దేవా చేశారు నిన్న మర్రిపాడు మండలంలో రెడ్డి కులం పై ఆనం వాగ్దానం తీవ్రంగా ఖండిస్తూ కులం పేరిట ప్రజలకు అదే పథకాలను అడ్డుకుంటామని చెప్పడం హాస్య స్పదంగా ఉందని అన్నారు రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం పై ప్రజలు విసిగి వేశారని ఏ క్షణంలో ఎన్నికలు వచ్చిన ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు



### లక్ష్యసాధన వైపు దృష్టి పెట్టి

## పరీక్షలలో విజయం సాధించాలి

పలమనేరు,పెన్ పవర్, జనవరి 21,

లక్ష్యసాధన వైపు దృష్టి పెట్టి పరీక్షలలో విజయం సాధించాలని మదర్ థెరిసా కళాశాల కరెస్పాండెంట్ ఎమ్.రవీంద్రబాబు అన్నారు.బుధవారం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహించారు.ఇందులో భాగంగా హైదరాబాదుకు చెందిన ప్రముఖ మానసిక తత్వవేత్త,మోటివేటర్ సందీప్ సంద్ర విద్యార్థులకు అవగాహన కల్పించారు.సాధారణంగా విద్యార్థులకు పరీక్షలు ముందున్న భయము,ఆందోళనలు వదిలి లక్ష్యంవైపు దృష్టి పెడితే ఖచ్చితముగా విజయం సాధిస్తారన్నారు.అలాగే ఆరోగ్యాన్ని కూడా కాపాడుకొంటూ,అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఇందులో విద్యార్థుతో పాటు చైర్మన్ సునీల్,అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి, మధుసూదన్ రావు, దివాకర్ రెడ్డి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి జీవితాన్ని చక్కదిద్దుకోవాలి

పలమనేరు,పెన్ పవర్, జనవరి 21,

మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండి జీవితాన్ని చక్కదిద్దుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. బుధవారం కల్లుపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు మరియు మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలపై ఆయన అవగాహన కల్పించారు.పాఠశాల ఆవరణములో మరియు పాఠశాల చుట్టుప్రక్కల వీటి వాడకం మరియు అమ్మకాలు ఉండరాదని హెచ్చరించారు.బాల్య దశలో గురువులు చెప్పే విషయాలను చక్కగా పాటించి మంచి పౌరులుగా తయారు కావాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచైతన్య మాట్లాడుతూ..ఈ మధ్యకాలంలో తులిప్ అనే చాక్లెట్ల రూపంలో డ్రగ్స్ వాడకం పెరిగిందని,ఆ పొగాకు ఉత్పత్తుల వాడకం క్రమంగా మెదడును తరువాత శరీరాన్ని పాడు చేస్తుందని,ఇదే విషయాన్ని ఇంట్లో పెద్దలకు కూడా వివరించాలని కోరారు.అనంతరం విదార్థులు,ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది కలిసి పొగాకు ఉత్పత్తులు,మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.ఇందులో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ విముక్తి రథం ప్రారంభానికి విస్తృత మద్దతు



శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, జనవరి, 21 : భారత ప్రభుత్వము మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంయుక్తంగా ప్రారంభించిన 100 రోజుల ఇంటెన్సివ్ క్యాంపెయిన్లో భాగంగా, బాల్య వివాహ రహిత భారతదేశాన్ని నిర్మించాలనే మహత్తర లక్ష్యంతో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో “బాల్య వివాహాల విముక్తి రథం (బాల్ వివాహ్ ముక్తి రత్)” కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరుపతి జిల్లాలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు అధికంగా చోటు చేసుకుంటున్న గ్రామాలను లక్ష్యంగా చేసుకొని, తీవ్రతతో కూడిన కాలపరిమితి అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ రథాన్ని వినియోగించనున్నారు.

ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు రేణిగుంట సీఐ జయచంద్ర, ఎస్సై ధర్మారెడ్డి, ఎంఈఓ రంగనాథం, డిప్యూటీ తహసిల్దార్, రేణిగుంట సర్పంచ్ నగేష్, గుత్తువారిపల్లి సర్పంచ్ మంజుల తదితరులు తమ సంతకాలు చేసి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా రేణిగుంట సీఐ జయచంద్ర మాట్లాడుతూ, సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలలో బాల్య వివాహం ప్రధాన సమస్యగా మారిందన్నారు. బాల్య వివాహాల వల్ల పిల్లలు తమ బాల్యాన్ని కోల్పోవడమే కాకుండా, శారీరకంగా, మానసికంగా తీవ్ర





ఒత్తిడులకు గురవుతారని పేర్కొన్నారు. ప్రగతి వంటి స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో, పిల్లల్లో బాల్య వివాహాలపై స్పష్టమైన అవగాహన పెరిగి, భవిష్యత్తులో ఈ అనర్ధాన్ని పూర్తిగా నివారించేందుకు దోహదపడుతుందని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా ఆపేందుకు పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ, జిల్లా కోఆర్డినేటర్ రాజారెడ్డి, జయలక్ష్మి, కమ్యూనిటీ సోషల్ వర్కర్లు కోటయ్య, లతతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# మైనారిటీ నాయకులు జాకిర్ కుటుంబాన్ని పరామర్శించిన..ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు పెన్ పవర్ జనవరి 21.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మైనారిటీ సీనియర్ నేత జాకిర్ కుటుంబ సభ్యులను..నెల్లూరు కోటమిట్టలోని వారి నివాసానికి వెళ్ళి..వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. మైనారిటీ నేతలతో కలిసి.. పరామర్శించారు.

ఈ సందర్భంగా జాకీర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి..ధైర్యంగా ఉండాలని.. సూచించారు.

నెల్లూరు నగర నియోజకవర్గ సినియర్ మైనారిటీ నాయకులు జాకీర్ మృతి పట్ల వైఎస్ఆర్సిపి పార్టీ దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం జరిగిందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

జాకీర్ ఎంతో మంచి మనిషి అని..ఆయన ప్రమాదవశాత్తు మరణించడం ఎంతో దురదృష్టకరమని తెలిపారు.ఒక మంచి వ్యక్తి,యువ నాయకుడు, కమిట్ మెంట్ ఉన్న నేత ఒకరికి సహాయపడే గుణం కలిగిన వ్యక్తి జాకీర్ అని కొనియాడారు.జాకీర్ గారి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ.. వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం కల్పించాలని ప్రార్థించారు ..వారి కుటుంబానికి భవిష్యత్తులో భగవంతుడు మంచి చేకూర్చాలని.. చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ప్రభుత్వంస్వచ్ఛంద సంస్థల సమన్వయంతో బాల్య వివాహాలపై పోరాటం ప్రారంభం

శ్రీకాళహస్తి , పెన్ పవర్, జనవరి ,21 : 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని సాధించాలనే మహత్తర లక్ష్యంతో, భారత ప్రభుత్వము మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంయుక్తంగా ప్రారంభించిన 100 రోజుల ఇంటెన్సివ్ క్యాంపెయిన్లో భాగంగా, తిరుపతి జిల్లాలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో “బాల్య వివాహాల విముక్తి రథం (దీుశ్రీ ఎఅఋుష్త్ర వీబన్‌అ ఞష్ట్ర)” కార్యక్రమాన్ని ఈరోజు తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఆధ్వర్యం వహించగా, ఆంధ్రప్రదేశ్ మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి గౌరు చరితారెడ్డి ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా రథాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గాలి మాధవి ఎమ్మెల్యే, దాసరి సుధా ఎమ్మెల్యే, నెలవల విజయశ్రీ ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యే, అలాగే ప్రశాంతి రెడ్డి, లోకం నాగ మాధవి, వరుపుల సత్యప్రభ, కల్పలత, కావలి గ్రీష్మ ప్రసాద్, డా. మధుసూదన్, డబ్ల్యుసీడీపీడీ వసంత భాయ్ తదితరులు పాల్గొని జెండా ఊపి, సంతకాలు చేసి తమ మద్దతును తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతి సంస్థ డైరెక్టర్ కేవీ రమణ మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బాలల



హక్కుల పరిరక్షణకు సమాజాన్ని చైతన్యవంతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. తిరుపతి జిల్లాలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాలు మరియు బాల్య వివాహాల అధిక ప్రబలత ఉన్న గ్రామాల్లో 30 రోజుల పాటు ఈ రథం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల పురోహితులు, పాస్టర్లు, హజరత్లు, కుల పెద్దల నుంచి మద్దతు సేకరించి, 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని నిర్మించడమే ఈ ఉద్యమం యొక్క అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, డీఆర్డీఏ ఏపీడీ ప్రభావతి, సీడీపీఓలు కృష్ణ మంజరి, రాస్ సీడీపీఓ సుధారాణి, డిసిపిఓ శివశంకర్, సంబంధిత శాఖల సిబ్బంది, ప్రగతి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజారెడ్డి, అలాగే నారాయణ, జయలక్ష్మి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పఠాన్ కాలేషా మృతి వైఎస్ఆర్‌సీపీకి తీరని లోటు

## - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, పెన్ పవర్, జనవరి, 21 : శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్ తండ్రి, సీనియర్ నాయకుడు పఠాన్ కాలేషా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన సమయంలో స్థానికంగా లేని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బుధవారం పట్టణానికి చేరుకున్న వెంటనే పార్టీ కార్యకర్తలు ఈ విషాద వార్తను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన జయరాంరావు వీధిలోని పఠాన్ ఫరీద్ నివాసానికి



చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ,పఠాన్ కాలేషా మృతి శ్రీకాళహస్తి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. గత ఎన్నికల్లో పార్టీ కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.అలాగే పఠాన్ ఫరీద్ కుటుంబానికి పార్టీ సంపూర్ణ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి

## - తోట మునికృష్ణారెడ్డి పిలుపు

తొట్టంబేడు, పెన్ పవర్, జనవరి 21 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్లిపూడి గ్రామానికి చెందిన తోట మునికృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఆయన కుమార్తె తోట యమున పుట్టినరోజు సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల



విద్యార్థులకు రాత సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా, మధ్యాహ్న భోజనంలో భాగంగా చికెన్ బిర్యానీ, స్వీట్, అరటి పండ్లను అందజేశారు. ముందుగా విద్యార్థుల సమక్షంలో పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లి తోట మునెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.ఎం.వి. కృష్ణయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహకరమని వారు అభిప్రాయపడ్డారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది



ఆత్మకూరు పెన్ పవర్ జనవరి 21.

సిపిఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లిలో సిపిఎం జిల్లా, పట్టణ నాయకులు ఈ ఆందోళనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా పని హక్కును కాపాడుకుందాం అంటూ పోస్టర్లను ఆవిష్కరించారు. మరోవైపు అనకాపల్లి జిల్లాలో రైతు నేత అప్పలరాజు పై అక్రమంగా పిడి యాక్ట్ పెట్టి అరెస్టుకు నిరసనగా వాటి పోస్టులను కూడా ఆవిష్కరించారు. ఈ పోస్టర్లను చేతబట్టి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ సందాని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారిచే ప్రయత్నం చేస్తోందన్నారు. గతంలో ఉన్న 90 శాతం కేంద్రం వాటా, 10 శాతం రాష్ట్రాల వాటాను మార్చి 60 శాతం కేంద్రం ఇస్తూ 40 శాతం రాష్ట్రాలు భరించాలని మార్చడం సరైన విధానం కాదన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఇప్పటికే అప్పుల ఊబిలో కోరుకుపోయి ఉందన్నారు. 10% వాటానే కూలీలకు ఇవ్వలేని పరిస్థితిలో ఉండగా 40 శాతానికి పెంచితే పథకం పూర్తిగా నీరుగారుతుందన్నారు. మరోవైపు 200 రోజుల పని దినాలను పెంచుతామని చెప్పిన ప్రభుత్వం 125 రోజులకే పరిమితం చేయడం సరైన విధానం కాదన్నారు. ఒక్క కంపెనీని కూడా ఏర్పాటు చేయలేని కేంద్రం ఉన్నవాటి ఉన్న వాటిని పేర్లు మార్చుకుంటూ పోతుందన్నారు. సిఐటియు జిల్లా నాయకులు జి శివప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మత్స్యకార సమస్యలపై పోరాడుతున్న రైతు నేత అప్పలరాజుపై పీడీ యాక్ట్ చట్టాన్ని వేసి అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. నెల్లూరు జిల్లాలో డ్రగ్స్ మాఫియా వెచ్చెరెళ్ళిపోతుంటే చర్యలు తీసుకోలేని ప్రభుత్వం మత్స్యకార సమస్యలపై పోరాడుతున్న అప్పలరాజు పై పిడి యాక్ట్ నమోదు చేయడం దారుణం అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాగాల శ్రీహరి ఆర్ల హజరత్ అయ్యా షేక్ కాలేశా కృష్ణ మనోహర్ బాలయ్య వెంకటరామిరెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు బెట్ షేక్ సంధాని మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బైట్ జి శివ ప్రసాద్ సిఐటియు జిల్లా నాయకులు

# రెండు ఇండ్లల్లో భారీ చోరీ.

## -తాళాలు వేసిన ఇల్లే టార్గెట్.

చంద్రగిరి,,పెన్ పవర్,జనవరి 21.

తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలోవున్న దాసరి వీధిలో వరుసగా రెండిళ్లలో మంగళవారం రాత్రి చోరీలు జరిగాయి. తాళాలు వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని చేతివాటం ప్రదేశించారు చోరులు. రిటైర్ అయిన బ్యాంకు ఉద్యోగి మృతి చెందడంతో ఒంటరిగా ఉన్న సులోచన. మంగళవారం జాతర కోసం డోర్నకంబాల బంధువుల ఇంటికి వెళ్ళింది. దీనిని ఆదునుగా మార్చుకున్న దొంగలు ఆమె ఇంటిలో 112 గ్రాములు బంగారు నగలను అపహరించారు. అదే వీధిలో రవి ఇంటిలో 200 గ్రాముల బంగారం చోరీ చేసి పరారయ్యారు. బుధవారం ఉదయం ఇంటికి వచ్చిన బాధితులు చంద్రగిరి పోలీసులు సంప్రదించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై వన్‌టౌన్ పోలీసుల ఉక్కుపాదం

**ప్రజల ప్రాణాలే లక్ష్యం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ వెంకట సుబ్బారెడ్డి**





శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,జనవరి ,21 :
వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వన్‌టౌన్ ఎస్ఐ వెంకట సుబ్బారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. పట్టణంలోని బస్టాండ్ పరిసరాలు, మార్కెట్ ప్రాంతం, ప్రధాన రహదారులు, కాలేజీ రోడ్డు, హాస్పిటల్ జంక్షన్ వంటి రద్దీ ప్రాంతాల్లో వాహనదారులను ఆపి బ్రెత్ అనలైజర్‌తో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిని గుర్తించి కేసులు నమోదు చేశారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై కూడా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ,"డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల నిరపరాధుల ప్రాణాలు పోతున్నాయి. ప్రజల భద్రతే మా ప్రథమ లక్ష్యం. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోము" అని హెచ్చరించారు. స్థానిక ప్రజలు పోలీసుల చర్యలను అభినందిస్తూ, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగించాలని కోరారు. వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే శిక్ష తప్పదు వన్‌టౌన్ ఎస్సై వెంకట సుబ్బారెడ్డి.

# 13 నెలల పాప కిడ్నాప్.

**ప్రత్యేక టీం తో పోలీసులు వెతుకులాట.**



తిరుపతి,పెన్ పవర్,జనవరి 21.
తిరుపతి నగరంలోని చింతల చేనులో బుధవారం ఉదయం 13 నెలల పాప కిడ్నాప్ కు గురైంది. ఇంటి ముందు ఆడుకుంటున్న జయశ్రీ కనపడకపోవడంతో తల్లి సుచిత్ర తండ్రి మస్తాన్ ఇరువురు వెతికారు చివరకు తిరుపతి ఈస్ట్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు సిసి ఫుటేజ్ విచారణలో ప్రక్క ఇంటిలో ఉన్న మారెమ్మ మురుగన్ లు ఇరువురు కిడ్నాప్ చేసినట్టు గుర్తించారు. వారి ఇరువురిని పట్టుకునేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటుచేసిన సిఐ శ్రీనివాసులు పాపను కనిపెట్టేందుకు వెతుకుతున్నారు. అయితే పాప తల్లిదండ్రులు తమ పాపను ఏమైనా చేస్తారా ఏమో అని ఉద్వేగానికి గురై కన్నీరు పెడుతున్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన ఆరాధన ఉత్సవాలు

**- శ్రీ చింతలముని,నల్లారెడ్డి స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి - టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి**

ఆస్పరి ,పెన్ పవర్ ,జనవరి ,21 : జనవరి 21 ఆస్పరి మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలగందుతున్న శ్రీ చింతలముని,నల్లారెడ్డి స్వాముల వారి 36వ ఆరాధన మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి గ్రామ పెద్దలు తెలిపారు. శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల స్వాముల 36వ ఆరాధన మహోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 20 వ తేదీ మంగళవారం ఉదయం 8:30 నుండి గణపతి పూజ,పుణ్యాహవాచనము,కంకణదారణ, బుద్వీకరణశీ,పంచగవ్యప్రాశనము,కలశస్థాపన,అభిషకవ ు,మధ్యాహ్నం 12: 00 గంటలకు మహామంగళహారతి తీర్థ ప్రసాదలు అందించారు. సాయంత్రం 6 గంటలకు గణపతి హోమం, సుదర్శనహోమము, ప్రదోషపూజ,రాత్రి 8:00 గంటలకు మహా మంగళహారతి, రాత్రి8:30 గంటలకు గీతోపన్యాసములు ఉంటుందన్నారు. 21న బుధవారం ఉదయం 8 గంటల నుండి ప్రాత:కాలపూజ, పంచామృతాభిషేకము, 10-00గంటలకు రుద్ర హోమము,నవగ్రహ వాస్తు హోమములు, 12 గంటల నుండి అష్టదికాపలక, కూష్మాండబలి ప్రధానము పూర్ణాహుతి,కలశ ఉద్వాసన,మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమలు నిర్వహిస్తారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. రాత్రి 10 గంటలకు 2 తెలుగు రాష్ట్రాల భజన పోటీలు వైభవంగా జరిగాయి. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అంతకుముందు స్వామివారి ఉత్సవాలుకు టిడిపి ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కుమారుడు చంద్రశేఖర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు





# రేపల్లె - ఇసుకపల్లి హమాలీ కార్మికులకు యాజమాన్యం చెల్లించే కూలి రేట్లను పెంచాలి

**- ఏఐటియుసి బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్.**

**- తమ హక్కుల సాధనకై హమాలీ కార్మికులు రేపల్లెలో ధర్నా.- కార్మికుల ధర్నాతో నిలిచిపోయిన లోడు లారీలు.**

**- బందుకైనా సిద్ధం కార్మికులు యాజమాన్యానికి హెచ్చరిక.**



రేపల్లె ,పెన్ పవర్ ,జనవరి ,21 :
హమాలి కార్మికులకు చెల్లిస్తున్న కూలి రూ. 28 నుండి రూ. 50 రూపాయలకు పెంచాలని, గత ఆరు నెలలుగా అనేక ఉద్యమాలు, ధర్నాలు, నిరసనలు కార్మికులు చేస్తున్న పెడచెవ్వున పెడుతున్న వైఖరికి నిరసనంగా రేపల్లె - ఇసుకపల్లి హమాలి కార్మికులు ఇసుకపల్లి గోడౌన్ల వద్దకు వచ్చిన బియ్యం లారీల ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా సంబంధిత యాజమాన్యానికి కార్మికులకు చెల్లించవలసిన కూలి రేట్ల విషయములో తెలియపరుస్తున్నప్పటికిని పెడచెవిన పెడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ ఇదే పద్ధతిని కొనసాగిస్తే కార్మికులు బందుకు సిద్ధం అని శామ్యూల్ హెచ్చరించారు. రేపల్లె, బాపట్ల, వేమూరు వేర్ హౌస్ గోడౌన్ లో పనిచేస్తున్న తమకు 50 రూపాయలు పెంచి ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికులకు పెంచవలసిన 50 రూపాయలు చెల్లించకపోతే దీనిపై రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఉద్యమించే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. ఏప్రిల్ 9న బాపట్లలో నిర్వహించే ఏఐటీయూసీ జిల్లా మహాసభలను కార్మికులు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె - ఇసుకపల్లి ఎం.ఎల్.ఎస్. పాయింట్ హమాలి కార్మికులు మేరుగ వసంతరావు, అమర్తలూరి రవీంద్రబాబు, కొండేటి రామయ్య, అమర్తలూరి చంటిబాబు, సునీల్ చేబ్రోలు, పెనుబాక రత్నబాబు, రత్న కిరణ్, కర్ర రవిబాబు, కర్ర రాజు తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు

# హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- లిబాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ:-**



రేపల్లె ,పెన్ పవర్ ,జనవరి ,21 :
సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యం లో జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం వరకు జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా భట్టిప్రోలు లో భారత మాత పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో గ్రామ ధార్మిక సమితి ఆధారంగా భారతమాత పూజలు నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి తో పాటు దేశభక్తి కలిగి ఉండాలని. జనవరి 26వ తేదీ భారత దేశ ప్రజలందరూ కూడా దేశభక్తిని నింపుకునే రోజుగా పూర్తి స్వాతంత్రం వచ్చి మన రాజ్యాంగాన్ని మనం అమలుపరచుకున్న రోజుగా గుర్తు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు ,చందలూరి రామకోటేశ్వరరావు చెన్న ఉమామహేశ్వరరావు వంగర చలమయ్య సిద్ధాంతి బండారు శ్రీనివాసరావు యర్రంశెట్టి కర్ణ శ్రీనివాసరావు చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

**కలెక్టరేట్ లో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**అరకు కాఫీ కి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు-అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించి ఆరోగ్యంగా జీవించాలి-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

,పెన్ పవర్ ,జనవరి ,21 : నంద్యాల జనవరి 21:
అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ హాల్ ఆవరణంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ,జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ లతో కలిసి అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అరకు కాఫీకి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇది మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి అవుతుందని మొదటగా రాష్ట్రంలోని ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ అరకు కాఫీకి అలవాటు పడే విధంగా చూడాలన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని చాలామంది అరకు కాఫీని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎంతో రుచికరంగా ఉండే అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించాలన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వారికి కలెక్టరేట్లో స్థలం ఇచ్చి అరకు టీ స్టాల్ కొరకు లోన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. అరకు కాఫీ స్టాల్ నిర్వాహకులు కాఫీని క్వాలిటీగా రుచికరంగా చేసి ప్రజలకు విక్రయించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ప్రతి ఒక్కరూ అరకు కాఫీని సేవించి ఆరోగ్యంగా జీవించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరి మన్ననలు ప్రశంసలు పొందిన అరకు కాఫీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయించాలని సూచించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో డిఆర్డిఏ, హార్టికల్చర్ వారి సపోర్టుతో ఈ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అరకు కాఫీ యూనిట్ కాస్ట్ మొత్తం 6 లక్షలు కాక అందులో 35% సబ్సిడీ ఇస్తూ మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ద్వారా




రుణం మంజూరు చేయించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వస్తున్న ప్రజలందరూ అరకు కాఫీ ని రుచి చూసి రూరల్ లవ్లీ వుడ్ ఆక్టివిటీస్ కు సపోర్టు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాముునాయక్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో కొత్త పార్టీలు

**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** ఏపీలో కొత్త పార్టీలు రానున్నాయా? ఆ స్పేస్ ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఏపీలో ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. జాతీయ పార్టీల ప్రభావం అంతంత మాత్రమే. అధికార టిడిపి, జనసేనలు ప్రాంతీయ పార్టీలు. వాటితో అధికారం పంచుకున్న బిజెపి జాతీయ పార్టీ. మరో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ ఉంది. అది సైతం ప్రాంతీయ పార్టీ. ఇంకా చిన్నచితకా పార్టీలు ఉండనే ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రాంతీయ పార్టీల ఏర్పాటు అంశం అనేది హాట్ టాపిక్ అవుతోంది. ప్రధానంగా ఏబీ వెంకటేశ్వరరావు, విజయసాయిరెడ్డి, షర్మిలాలు కొత్త పార్టీలు పెడతారని ప్రచారం నడుస్తోంది. అయితే ఈ ముగ్గురు పార్టీలు పెడితే ఎవరికి నష్టం అంటే మాత్రం.. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి. అయితే ఆ ముగ్గురు టార్గెట్ సైతం జగన్మోహన్ రెడ్డి పార్టీ అని తెలుస్తోంది. వారి పార్టీల ఏర్పాటు వెనుక కూడా ఒక రకమైన వ్యూహం ఉన్నట్లు సమాచారం. అయితే వారి పార్టీ ప్రకటన నేరుగా లేదు కానీ ప్రచారం మాత్రం జరుగుతోంది.ఏబీ వెంకటేశ్వరరావుజగన్మోహన్ రెడ్డి సర్కార్ బాధిత అధికారి. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి సర్కార్లు ఆయన ఇంటలిజెన్స్ అధికారిగా పనిచేశారు. అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేలు చాలామంది టీడీపీలో చేరారు. ఆ సమయంలో నిఘా అధిపతిగా ఉన్న ఆయన టిడిపికి అనుకూలంగా పనిచేశారన్న అనుమానం జగన్ లో ఉండేది. అందుకే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితుడిగా మారారు ఏబీ వెంకటేశ్వరరావు. ఈ రాష్ట్రానికి డిజిపి కావాల్సిన అధికారి లూప్ హోల్స్ లో ఉండిపోయారు. ప్రమోషన్ పొందిన నాడే పదవీ విరమణ చేశారు. అయితే ఇంతటి మూల్యాన్ని చెల్లించుకున్న తనకు తెలుగుదేశం అధికారంలోకి వస్తే మంచి గుర్తింపు ఉంటుందని భావించారు. అయితే తన ఆలోచనకు తగ్గట్టు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు, పదవి దక్కలేదు. పైగా తాను ఆశించినట్టు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి ట్రీట్మెంట్ ఇవ్వడం లేదన్న ఆవేదన ఉంది. మరోవైపు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సైతం తనకు ఇబ్బందులు ఉన్నాయి. అందుకే ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తానని ఇటీవల ప్రకటించారు.మరోవైపు విజయసాయిరెడ్డికొత్త పార్టీ పెడతారన్న ప్రచారం నడుస్తోంది. ఏడాది కిందట ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యత్వంతో పార్టీకి కూడా రాజీనామా చేశారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు.. అయితే ఆయన రూటు మార్చినట్టు కనిపిస్తున్నారు. ఇటీవల నిత్యం జగన్ కోటరిని టార్గెట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించే వీలుగా ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. దీని వెనుక తెలుగుదేశం హస్తం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి రెడ్డి సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి దక్కకుండా విజయసాయిరెడ్డి తో పార్టీని ఏర్పాటు చేయిస్తున్నారన్న ప్రచారం మాత్రం జరుగుతోంది.వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా టాక్ నడుస్తోంది. తెలంగాణలో తన తండ్రి పేరిట పార్టీ ఏర్పాటు చేసిన షర్మిల అక్కడ నడపలేకపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు అందుకున్నారు. సోదరుడు జగన్తో వచ్చిన విభేదాలతో ఆయనను అధికారం నుంచి దూరం చేయాలని చూసారు. ఆ విషయంలో సక్సెస్ అయిన ఏపీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాలేదు. అందుకే కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలను తప్పిస్తుందన్న ప్రచారం నడుస్తోంది. ఈ తరుణంలో ఆమె ప్రత్యేక రాయలసీమ సాధన కోసం ఒక పార్టీని ఏర్పాటు చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటీవల రాజకీయంగా యాక్టివిటీస్ తగ్గించారు షర్మిల. అందుకే ఈ ప్రచారం మరింతగా సాగుతోంది. అయితే వీరు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తారు అనేది ఒక్క ప్రచారం మాత్రమే. వారు పార్టీలు ఏర్పాటు చేస్తే మాత్రం అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగించే విషయమే.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ

**కడప, జనవరి 21, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు.ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది.అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు. ఇప్పుడే పాదయాత్ర చేపట్టినా ఎన్నికలకు ఇంకా సమయం ఎక్కువగా ఉండటంతో దాని ప్రభావం తగ్గిపోతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నారని సమాచారం. అందుకే ఎన్నికలకు ఒకటి లేదా రెండు సంవత్సరాల ముందు మాత్రమే పాదయాత్ర ప్రారంభించే యోచనలో ఉన్నారని చెబుతున్నారు.ఇదిలా ఉండగా, మధ్యలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , కార్పొరేషన్ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎలా ముందుకు సాగుతుంది, ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. పైగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కూడా చర్చ సాగుతోంది. ఆయన మోకాళ్ల సమస్యతో పాటు నడుము నొప్పితో బాధపడుతున్నారని ప్రచారం ఉంది. బహిరంగంగా చెప్పకపోయినా, గత కొన్నేళ్లుగా ఆయన వ్యవహార శైలిని గమనిస్తే ఆరోగ్య ఇబ్బందులు ప్రభావం చూపుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటూ వైసీపీ భవిష్యత్ అడుగులు ఎలా ఉండబోతాయన్నదే రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## వైసీపీకి కొత్త అధ్యక్షుడు... ధర్మాన



**గుంటూరు, జనవరి 21, పెన్ పవర్:** చంద్రబాబు ఆలోచన జగన్ చేస్తున్నారా? పార్టీ అధినేతగా ఉంటూ రాష్ట్ర పగ్గాలు మరొకరికి అప్పగించనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2014 వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఉండేవారు చంద్రబాబు. కానీ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా మారి రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరొకరికి అప్పగించారు. ఇప్పుడు జగన్ సైతం వైసీపీ రాష్ట్ర పగ్గాలు సీనియర్ నేతకు అప్పగించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తం జగన్మోహన్ రెడ్డి సోలో అన్నట్టు పరిస్థితి మారింది. ఆపై ఆయన చుట్టూ ఆ నలుగురు చేరారని.. వారి వల్లే పార్టీ ఓడిపోయిందన్న విమర్శ ఉంది. అందుకే ఈసారి రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలను సీనియర్ నేతకు అప్పగించేందుకు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తద్వారా పార్టీలో సీనియర్లకు సైతం గౌరవం కల్పించినట్లు అవుతుంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి కొనసాగుతూ వచ్చారు. గౌరవ అధ్యక్షురాలిగా విజయమ్మ ఉండేవారు. కానీ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో ఆమెకు అండగా నిలిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తప్పుకున్నారు విజయమ్మ. అప్పటినుంచి పార్టీని అంతా తానై నడిపిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే గతంలో విజయసాయిరెడ్డి కొద్దిరోజులపాటు జగన్ తర్వాత అన్నట్టు పరిస్థితి ఉండేది. అటు తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ బాధ్యతలను చూస్తున్నారు. అయితే జగన్ చుట్టూ ఉన్న వారితో పని జరగదని.. పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నందున రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది క్రియేట్ చేయాలన్న ఆలోచన వచ్చినట్లు సమాచారం. పార్టీ అధినేతగా జగన్మోహన్ రెడ్డి ఉంటే.. రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరే నేతకు అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వినిపించిందట. అందుకే పార్టీలో ఒక సీనియర్ నేతకు అధ్యక్ష బాధ్యతలు కానీ.. పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా కానీ అవకాశం ఇస్తారని తెలుస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ నేతగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు. 1989లో తొలిసారిగా ఆయన పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. మంత్రి కూడా అయ్యారు. రాజశేఖర్ రెడ్డి కి అత్యంత ఆప్తుడిగా మెదిలారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు మంత్రిగా వ్యవహరించారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో రెండున్నర ఏళ్ల పాటు మంత్రి అయ్యారు. మంచి వాగ్దాటితోపాటు సబ్జెక్టు ఉన్న నేత. అటువంటి నాయకుడికి వైసిపి రాష్ట్ర అధ్యక్ష పదవి కానీ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కానీ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తద్వారా జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీ కి చెక్ పడవచ్చు అన్నది ఆలోచన. ఆపై జగన్మోహన్ రెడ్డి సీనియర్లను కలుపుతున్నారని సంకేతాలు పంపించినట్లు అవుతుంది. అందుకే త్వరలో ధర్మాన ప్రసాదరావు కు కీలక పదవి ఖాయమని తెలుస్తోంది.

# విశాఖలో ఇమ్మిగ్రేషన్ ఆఫీస్

**విశాఖపట్టణం, జనవరి 21, పెన్ పవర్:** విశాఖపట్నం నగరం రోజురోజుకీ విస్తరిస్తూ ఒక మెగా సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన ఈ నగరానికి తాజాగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక బహుమతి అందించింది. కేంద్ర హోం శాఖఆధ్వర్యంలో పనిచేసే ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం ఉత్తరాంధ్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ కార్యాలయం ప్రారంభం కావడంతో విశాఖతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది.ఇప్పటికే మరో ముఖ్యమైన అభివృద్ధి కూడా సమీప భవిష్యత్తులో పూర్తి కాబోతోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే కొన్ని నెలల్లో అందుబాటులోకి రానుంది. అక్కడి నుంచి తొలి అంతర్జాతీయ విమానం విదేశాలకు ఎగరబోతున్నట్టు సమాచారం. రానున్న రోజుల్లో అమెరికా, ఆస్ట్రేలియా సహా పలు దేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఇమ్మిగ్రేషన్ సేవలు తప్పనిసరి కావడంతో విశాఖలోనే ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం సమయోచిత నిర్ణయంగా భావిస్తున్నారు.ఇంతవరకూ విశాఖ లేదా ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి విదేశాలకు వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా హైదరాబాద్ లేదా చెన్నై నగరాలకు వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి వచ్చేది. దీనివల్ల సమయం, ఖర్చు రెండూ ఎక్కువయ్యేవి. ఇప్పుడు ఈ సదుపాయం నేరుగా విశాఖ లో లభించనుండటంతో ప్రజలకు పెద్దగా ఉపశమనం కలగనుంది. విదేశీ ఉపాధి, ఉన్నత విద్య, వ్యాపార అవసరాల కోసం వెళ్లే వారి సంఖ్య ఈ ప్రాంతంలో వేగంగా పెరుగుతోంది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకునే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.విశాఖకు అంతర్జాతీయ హోదా మరింత బలపడేందుకు ఈ ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయం కీలకంగా మారనుంది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరగా, వెంటనే సానుకూల స్పందన లభించడం విశేషం. ఇప్పటివరకు దేశీయ విమానాలకే పరిమితమైన విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలు, ఇకపై అంతర్జాతీయ స్థాయికి చేరుకోనున్నాయి. అందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తేవడం కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.రాబోయే రోజుల్లో అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకలతో పాటు కార్గో విమాన సేవలు కూడా విస్తరించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయి. ఐటీ రంగం, పర్యాటక రంగం అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. భోగాపురం విమానాశ్రయం కేవలం ఉత్తరాంధ్రకే కాకుండా ఒడిశా , ఛత్తీస్గఢ్ వంటి పొరుగున ఉన్న రాష్ట్రాల ప్రజలకు కూడా ఉపయోగపడనుంది. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు మరిన్ని విశాఖలో ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, నగర అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు.. 42 ఎకరాల భూమి



**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** హైదరాబాద్లోని అత్యంత ఖరీదైన కొండాపూర్ ప్రాంతంలో గల 42 ఎకరాల భూమి ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. సుమారు 4,000 కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమిపై తమకే అధికారం ఉందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. కర్నూలు కేంద్రంగా పనిచేసే బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ కు చెందిన ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేయడం సంచలనంగా మారింది.ఈ వివాదానికి మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే ఉన్నాయి. కర్నూలు జిల్లా కేంద్రంగా బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ రిజిస్టర్ అయింది. ఈ ట్రస్ట్కు కొండాపూర్లోని సర్వే నంబర్లు 105 నుంచి 108 వరకు సుమారు 42.03 ఎకరాల భూమి ఉంది. 2005లో అప్పటి ప్రభుత్వం జీఓ 2065 ద్వారా ఈ యూఎల్సీ మిగులు భూములను ట్రస్ట్కు క్రమబద్ధీకరించింది. బాలసాయిబాబా మరణం తర్వాత ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలను ఏపీ దేవాదాయ శాఖ చేపట్టింది. కర్నూలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారిని ఈ ట్రస్ట్కు అధికారిగా నియమించారు.ఈ వివాదంలో ప్రైవేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్ ప్రవేశించడంతో సమస్య సంక్లిష్టంగా మారింది. 2023లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులలో మార్పులు చేస్తూ, ట్రస్ట్ పేరుకు బదులుగా 'భూపతి ఎస్టేట్స్' పేరును చేర్చింది. బాలసాయిబాబా ట్రస్ట్ భూములను ఈ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తమకు సమాచారం ఇవ్వకుండా, ఏపీ పరిధిలో ఉన్న ట్రస్ట్ భూములను తెలంగాణ ప్రభుత్వం ఎలా బదలాయిస్తుందని ఏపీ దేవాదాయ శాఖ ప్రశ్నిస్తోంది. ఈ క్రమబద్ధీకరణ చెల్లదని, తెలంగాణ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది.తమ్మనబోయిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్ పై విచారణ సందర్భంగా ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ కీలకమైన కౌంటర్ దాఖలు చేశారు. ఈ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ చట్టం కింద ఏపీలో రిజిస్టర్ అయింది. కాబట్టి దాని ఆస్తుల నిర్వహణ ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోకే వస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని భూములు ఆ రాష్ట్రాలకే చెందుతాయన్న నియమం ఉన్నప్పటికీ, ఒక రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని ట్రస్ట్ ఆస్తులను మరో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఎలా కట్టబెడుతుందని ఏపీ ప్రశ్నిస్తోంది. ఈ భూములపై తెలంగాణకు ఎలాంటి పరిపాలనాపరమైన అధికారం లేదని ఏపీ తేల్చి చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఈ భూములు తమ భౌగోళిక పరిధిలో ఉన్నాయని, స్థానిక రెవెన్యూ నిబంధనల ప్రకారమే మార్పులు జరిగాయని భావిస్తోంది. అయితే, ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్పై తెలంగాణ ప్రభుత్వం తన తదుపరి వాదనలను కోర్టులో వినిపించాల్సి ఉంది. గతంలో కొందరు పిటిషన్లు వేసి ఉపసంహరించుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తుండటంతో, ఈ వ్యవహారం మరింత ముదిరేలా కనిపిస్తోంది.4,000 కోట్ల విలువైన భూమి కావడం, ఇందులో ఒక ఆధ్యాత్మిక ట్రస్ట్, ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వామ్యం కావడంతో ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపుతోంది. హైకోర్టు ఇచ్చే తీర్పు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల పంపకాల వివాదాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# టీడీపీలో సెకండ్ జనరేషన్

**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ఈ మార్చితో పార్టీకి 44 సంవత్సరాలు పూర్తై 45వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. పార్టీ ఆవిర్భావ సమయంలో యువకులుగా రాజకీయాల్లోకి వచ్చిన చాలా మంది నేతలు ఇప్పుడు వయోభారంతో సీనియర్ స్థాయికి చేరుకున్నారు. అప్పట్లో అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలి టికెట్ తీసుకుని అసెంబ్లీలో అడుగుపెట్టిన యువ నాయకులే, నేడు పార్టీలో అత్యంత అనుభవజ్ఞులుగా గుర్తింపు పొందుతున్నారు. కాలం మారినట్లే, రాజకీయాల్లోనూ మార్పు అవసరమన్న ఆలోచనలు ఇప్పుడు ఆ సీనియర్లలో మొదలయ్యాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ అంతటా చూస్తే, టీడీపీలోని సీనియర్ నేతల నుంచి ఒకే రకమైన మాట వినిపిస్తోంది. తాము ఇక రాజకీయాల నుంచి తప్పుకోవాలని, యువతకు అవకాశం ఇవ్వాలని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. ఇది ఒకరిద్దరి అభిప్రాయం మాత్రమే కాకుండా, చాలా జిల్లాల్లో వినిపిస్తున్న స్వరం కావడం విశేషం. ఈ జాబితా ఎంత పెద్దదంటే, ఒక ప్రాంతీయ పార్టీలో ఇంతమంది నేతలు ఒకేసారి పక్కకు తప్పుకునే పరిస్థితి దేశ రాజకీయాల్లో అరుదేనని చర్చ సాగుతోంది.సాధారణంగా రాజకీయాల్లో వయస్సుతో సంబంధం లేదని, చివరి శ్వాస వరకూ కొనసాగుతామని చెప్పే నాయకులు ఎక్కువ. కానీ టీడీపీ సీనియర్లు మాత్రం భిన్నంగా ఆలోచిస్తున్నారని అంటున్నారు. దీనికి ప్రధాన కారణంగా రాబోయే ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న పార్టీ వ్యూహం ఉందన్న ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా నారా లోకేష్ నాయకత్వం మరింత బలపడుతూ, ఆయన చుట్టూ కొత్త తరం నాయకుల బృందం తయారవుతుందని భావిస్తున్నారు. ఈ మార్పును దృష్టిలో పెట్టుకుని, ముందుగానే తాము తప్పుకుంటే మంచిదన్న ఆలోచన సీనియర్లలో ఏర్పడినట్టు చెబుతున్నారు.ఇదే సమయంలో మరో వ్యూహాత్మక ఆలోచన కూడా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గతంలో చంద్రబాబు నాయుడు వద్ద తాము కీలక పాత్ర పోషించినట్లే, ఇప్పుడు తమ వారసులను లోకేష్ టీంలోకి చేర్చితే భవిష్యత్తులో కుటుంబ రాజకీయాలకు భరోసా ఉంటుందన్న భావన కూడా ఈ నిర్ణయాల వెనుక ఉందని అంటున్నారు. "దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అన్న సామెత రాజకీయాల్లో ఉన్నవారికి మరింత వర్తిస్తుందన్న మాట వినిపిస్తోంది.ఇటీవల నర్సీపట్నం లో జరిగిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనకు 70 ఏళ్లు వచ్చాయని, ఇక రాజకీయాలకు గుడ్బై చెప్పాలని వేదికపైనే ప్రకటించడం పెద్ద చర్చకు దారితీసింది. ఆయన కుమారుడు విజయ్ పాత్రుడుకు వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పించాలన్న ప్రయత్నం జరుగుతోందన్న ప్రచారం కూడా ఉంది.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి పడిపోయిన కోహ్లీ... నెంబర్ వన్ ఎవరంటే...!

- ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకులు విడుదల
- అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్
- భారత్‌తో సిరీస్‌లో మిచెల్ అద్భుత ప్రదర్శన
- మూడు వన్డేల సిరీస్‌లో 352 పరుగులతో సత్తా చాటిన కివీస్ ఆల్ రౌండర్
- మిచెల్ ఖాతాలో 845 పాయింట్లు, కోహ్లీ ఖాతాలో 795 పాయింట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ అద్భుత ప్రదర్శనతో అతడిని వెనక్కి నెట్టి నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ మార్పు చోటుచేసుకుంది.

ఇటీవల భారత్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో డారిల్ మిచెల్ అసాధారణ ఫామ్‌తో చెలరేగాడు. ఈ సిరీస్‌లో ఏకంగా 352 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించి జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించాడు. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ కూడా శతకం (124) బాదినప్పటికీ, మిచెల్ ఇన్నింగ్స్ ముందు అది సరిపోలేదు. సిరీస్ ఆసాంతం చూపిన ఈ నిలకడైన ప్రదర్శన అతడి ర్యాంకింగ్‌ను అమాంతం పెంచింది.

తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, డారిల్ మిచెల్ 845 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ 795 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. వీరి తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది నవంబర్‌లో కేవలం మూడు రోజులు మాత్రమే నెంబర్ 1 స్థానంలో ఉన్న మిచెల్, ఇప్పుడు మరోసారి ఆ ర్యాంకును దక్కించుకోవడం విశేషం.

## ఐపీఎల్ 2026 షెడ్యూల్‌పై ఎన్నికల ప్రభావం.. వేదికలపై ఫ్రాంచైజీల మల్లగుల్లాలు

- రాష్ట్రాల ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలలో జాప్యం
- ఎన్నికల తేదీలు ఖరారయ్యాకే షెడ్యూల్ ప్రకటిస్తామన్న బీసీసీఐ
- ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్ హోం గ్రౌండ్స్‌పై వీడని సందిగ్ధత
- వారం రోజుల్లో వేదికలు ఖరారు చేయాలని ఫ్రాంచైజీలకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలలో జాప్యం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించే వరకు వేచి చూడాలని బీసీసీఐ నిర్ణయించింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలు తమ హోం గ్రౌండ్స్ విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం కూడా ఈ ఆలస్యానికి మరో కారణంగా తెలుస్తోంది.అసోం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాతే వాటికి ఇబ్బంది కలగకుండా ఐపీఎల్ షెడ్యూల్‌ను రూపొందించాలని బీసీసీఐ భావిస్తోంది. "ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. అవి ఖరారయ్యాక, మ్యాచ్‌లకు, పోలింగ్‌కు అడ్డంకులు లేకుండా షెడ్యూల్ తయారు చేస్తాం" అని బీసీసీఐ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి.

**ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై గందరగోళం**

మరోవైపు ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై నెలకొన్న గందరగోళం కూడా షెడ్యూల్‌పై ప్రభావం చూపుతోంది. గతేడాది ఐపీఎల్ 2025 విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో అక్కడ మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కొన్ని షరతులతో కూడిన అనుమతులు లభించినప్పటికీ, ఆర్‌సీబీ తమ హోం మ్యాచ్‌లన్నీ బెంగళూరులోనే ఆడుతుందా? లేక కొన్ని మ్యాచ్‌లను రాయ్‌పూర్‌కు తరలిస్తుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

ఇక, రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సీఏ)లో నెలకొన్న పరిపాలనా సమస్యల కారణంగా జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం లభ్యతపై సందేహాలున్నాయి. ఈ క్రమంలో పుణే వంటి బ్యాకప్ వేదికను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐ ఇప్పటికే రాజస్థాన్ ఫ్రాంచైజీకి సూచించింది. ఈ రెండు ఫ్రాంచైజీలు తమ హోం వేదికలను వారం రోజుల్లో ఖరారు చేయాలని బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. ఈ రెండు అంశాలు తేలిన తర్వాతే ఐపీఎల్-2026 పూర్తి షెడ్యూల్‌పై స్పష్టత రానుంది.

## అన్ని వరల్డ్ కప్‌లు ఆడాను.. ఇంట్లో కూర్చొని టోర్నీ చూడడం కొత్తగా అనిపిస్తుంది: రోహిత్ శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా దిగ్గజ క్రికెటర్ రోహిత్ శర్మకు ఎవరికీ లేని ఒక ప్రత్యేక రికార్డ్ ఉంది. అదేంటో కాదు ఇప్పటివరకు జరిగిన అన్ని టీ20 వరల్డ్ కప్ టోర్నీలు హిట్ మ్యాన్ ఆడేశాడు. 2007లో తొలిసారి మొదలైన టీ20 వరల్డ్ కప్ లో రోహిత్ ప్లేయర్ గా ఉన్నాడు. తొలిసారి జరిగిన ఈ పొట్టి ప్రపంచ కప్ ను ఇండియా సొంతం చేసుకుంది. అప్పటి నుంచి వరుసగా రోహిత్ టీ20 వరల్డ్ కప్ మిస్ కాకుండా ఆడాడు. ఓవరాల్ గా జరిగిన 9 టీ20 వరల్డ్ కప్ హిట్ మ్యాన్ ఆడి ఈ ఫార్మాట్ లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

2026 టీ20 వరల్డ్ కప్ ఇండియాలోనే జరగనుంది. తొలిసారి రోహిత్ శర్మ లేకుండా ఇండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది. ఈ భావన తనకు చాలా కొత్తగా ఉందని హిట్ మ్యాన్ తెలిపాడు.. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. " ఈ సారి జరగబోయే టీ20 వరల్డ్ కప్ ను మేము ఇంట్లో కూర్చొని చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ టోర్నీ ప్రారంభమైన తర్వాత ప్రతి వరల్డ్ కప్ నేను ఆడాను. తొలిసారి జట్టులో లేకపోవడం చాలా భిన్నంగా అనిపిస్తుంది. జట్టు టీ20 మ్యాచ్ లు ఆడుతున్నప్పుడు నేను జట్టులో మిస్ అవుతున్నాననే ఫీలింగ్ ఉండదు. కానీ వరల్డ్ కప్ లాంటి టోర్నీలో లేకపోతే మిస్ అవుతున్నా అనే ఫీలింగ్ కలుగుతుంది. ఇది నాకు కొత్త అనుభూతి. వరల్డ్ కప్ కోసం అందరిలాగే నేను ఎదురు చూస్తున్నాను". అని జియో హాట్ స్టార్ తో రోహిత్ శర్మ తెలిపాడు. 2026 వరల్డ్ కప్ కు 18 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. మరోసారి ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉండడంతో ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ పక్కా. అంచనాలకు తగ్గట్టుగా ఆడితే భారత జట్టు టైటిల్ నిలబెట్టుకోవచ్చు. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

## సాయిపల్లవి పై అమీర్ ఖాన్ ప్రత్యేక దృష్టి



నిధి అగర్వాల్ చిక్ ప్రీ-డ్రేప్డ్ లుక్





డ్యాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించిన సాయిపల్లవి ఇప్పుడు భారతదేశపు ఐకాన్ స్టార్ గా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అద్భుత నటిగా, పాన్ ఇండియన్ స్టార్ గా సాయిపల్లవి నిరూపిస్తోంది. టాలీవుడ్ కోలీవుడ్ మాలీవుడ్ సహా హిందీ చిత్రసీమలో ఇప్పుడు సాయిపల్లవి ప్రతిభ గురించిన చర్చ సాగుతోంది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ అంతటి వాడే సాయిపల్లవిపై ప్రశంసలు కురిపించారంటే అర్థం చేసుకోవాలి.అంత పెద్ద స్థాయికి ఎదిగిన ప్రతిభావంతురాలు సాయిపల్లవిని చూసి దక్షిణాది గర్వించాల్సిన సమయం వచ్చింది. మొదటి సినిమా -ప్రేమమ్-తోనే నిరూపించిన సాయిపల్లవి నేడు మోస్ట్ వాంటెడ్ స్టార్లలో ఒకరిగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. భారతీయ సినీపరిశ్రమల్లోని అగ్ర హీరోల సరసన సాయిపల్లవి నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంటోంది. అక్కడ రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సరసన రామాయణం లాంటి క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు అమీర్ ఖాన్ నిర్మాతగా, అతడి కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న -ఏక్ దిన్- అనే ప్రేమకథా చిత్రంలోను సాయిపల్లవి నటిస్తోంది.ఇది ఒక స్వచ్ఛమైన రొమాంటిక్ ఫిల్మ్. చాలా క్లాసిక్ రొమాన్స్ జానర్. ప్రేక్షకుడిగా నాకు భావోద్వేగాలతో కూడిన ప్రేమకథలంటే పిచ్చి. ఇది అచ్చం అలాంటి మ్యాజికల్ లవ్ స్టోరీ.. అని తెలిపారు. ఈ కథను మొదటిసారి విన్నప్పుడే తాను దానికి ఫిదా అయ్యానని, అందుకే తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నానని తెలిపారు.ఈ సినిమాతో హిందీలో అరంగేట్రం చేస్తున్న సాయి పల్లవిని ఆమిర్ ఆకాశానికెత్తారు. మేం సాయి పల్లవిని ఎంపిక చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నాము. తను అద్భుతమైన నటి.. ఈ సినిమాలో తన నటనతో ప్రాణం పోసింది! అని కొనియాడారు. తన కుమారుడు జునైద్ గురించి మాట్లాడుతూ.. జునైద్ కూడా చాలా బాగా నటించాడు. అతను నా కొడుకు కాబట్టి నేను ఎక్కువగా మాట్లాడకూడదు.. కానీ ఇద్దరూ కలిసి తెరపై మ్యాజిక్ చేశారు! అని చెప్పారు.-ఏక్ దిన్- చిత్రం 2016 నాటి పాపులర్ థాయ్ చిత్రం -వన్ డే-కి అధికారిక రీమేక్ అని సమాచారం. ఈ సినిమా 1 మే 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్‌లో చూపించినట్లుగా జపాన్ వంటి మంచు ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. జునైద్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఒక ఫీల్ గుడ్ అనుభూతిని ఇస్తుందని టీజర్ స్పష్టం చేస్తోంది.



రాయల్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌లో అషు రెడ్డి తాజా ఫోటో

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com